

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 2 మే 2025 పేజీలు 8




## ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తిచేస్తాం

**- సాగునీటి ప్రాజెక్ట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ప్రధాన బాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ –1, వనపర్తి జిల్లా రెవల్లి మండలం ఏదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు–రంగా రెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్ట్‌లను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్‌ల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026





మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100% పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని, ఏం ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. మంత్రుల వెంట ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదవత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

### పనులు త్వరగా పూర్తి చేయాలి : మంత్రి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని నార్లపూర్, వనపర్తి జిల్లాలోని ఏదుల ఫేజ్ 2 రిజర్వాయర్లను సందర్శించారు. మధ్యాహ్నం ఏదుల రిజర్వాయర్ వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంత్రికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి,


మిగతా 2లో






## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల మేజర్‌న్యూస్:** పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సింగ్ కళాశాల, హాస్టల్ భవనాలను పరిశీలించారు. జిం1 భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నీటిసరఫరా, తరగతి గదులు, ల్యాబ్‌లు, హాస్టల్ గదులు, ఇతర విద్యార్థులకు అవసరమైన అన్నివసతులను స్వయంగా పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా ,జిప్లస్‌వన్ నిర్మాణం పూర్తి చేయాలని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రౌండ్ ఫ్లోర్,మొదటి అంతస్తులో, ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్, పెయింటింగ్ విద్యుత్,తదితర సదుపాయాలు సంబంధించిన పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన సౌకర్యాలను విద్యార్థుల


మిగతా 2లో


## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోలు సంబంధించి ఆన్లైన్ ప్రోక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోటకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అప్పాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. సరైన తేమ శాతం,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ట్యాగ్‌చేసిన మిల్లుకు పంపించాలని ఆదేశించారు రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుకు కొనుగోలు వివరాలతో కూడిన కొనుగోలు పత్రం అంద చేయాలని అన్నారు.కొనుగోలు తర్వాత మిల్లుకు పంపే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు


మిగతా 2లో




## దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జిల్లా లోని మద్దూరు మండలంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ను త్వరగా పూర్తి చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలోని గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన సమస్యల దరఖాస్తుల పరిశీలనకు కోస్గి, మద్దూరు మండలాల తహసిల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ అధికారుల బృందం మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో సమస్యల వారీగా చేస్తున్న దరఖాస్తుల పేపర్ వర్క్ తో పాటు సమస్యల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. సదస్సులలో వచ్చిన విరాసత్, హద్దుల సమస్యలు, అసైన్డ్, పేరు మార్పిడి,


మిగతా 2లో

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



అందుబాటులోకి త్వరితగతిన తీసుకురావాలని అధికారులను ఆదేశిం చారు. ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశిలించారు. పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతమ్మ, టిజిఎంఎస్ ఐడిసిడి. ఈ శ్రీనివాసులు, ఎ.ఈ రహీముద్దీన్, కళాశాల సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి బాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లు కు రవాణా చేయుటకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలు వెంట వెంటనే %ట్యాబ్% లో నమోదు చేసి రైతులకు చెల్లింపులు త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శంకరా చారి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్,మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ సుందర్ రాజ్, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నదమ్ముల భాగ పరిష్కారం లాంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అధికారుల బృందం కొత్త చట్టం ద్వారా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహ సిల్దార్ అనిల్ కుమార్, డిటీ వాసుదేవ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్‌లను వేగంగా పూర్తిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బి.సంతోష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఎదుల రిజర్వాయర్ ఫేజ్ 2 ను పరిశీలించారు. అనంతరం ఎదుల టన్నెల్ ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## మేడే కార్మికుల పోరాటాలు త్యాగాలు హక్కుల పండుగ

### -ఎస్. సంతోష్. ( ఏఐటియుసి) జిల్లా ఉపాధ్యక్షులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు పురస్కరిం చుకొని (ఏఐటియుసి) కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ మేడే జెండా ఎగురవేయడం .కేంద్ర ప్రభుత్వం చట్టాలను .నాలుగు కోడ్ చట్టాలను తెచ్చి కార్మికుల హక్కులు పైన కాలరొస్తుంది .ఇకనైనా పోరాటాలకు సిద్ధం కావాలని .మేడే సందర్భంగా ఎంతోమంది అమరుల త్యాగం కార్మికుల జెండా ఎర్రజెండా ప్రభుత్వం వచ్చిన చట్టాలను నీరుగారిస్తుంది ఉద్యమాలకు కార్మికులు సన్నద్ధం కావాలి పిలుపునిచ్చారు ఈ సందర్భంగామాట్లాడుతూ కార్మిక వర్గం జరిగిన అనేక పోరాటాల ఫలితంగా భారతదేశంలో 44 కార్మిక చర్చలు రూపొందించ బడినవి అన్నారు ఆర్థిక విధానాల వల్ల కార్మిక వర్గం పైన తీవ్ర ఆర్థిక శ్రమదోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనాలు చెప్తారు ఉన్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఎందుకు అమలు జరగడం లేదు ప్రశ్నించడం జరిగింది మేడే పండుగ సందర్భంగా కార్మికులు ఎర్రజెండా ఎగరేయాలని పిలుపు అందుకొని జెండాను ఎదిరించుకునే పండుగ కార్మికుల హక్కుల గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో( ఏఐటీయూసీ )జిల్లా నాయకులు చెన్నప్ప వెంకటయ్య ఆస్పత్రి సిబ్బంది కార్మికులు ప్రవీణ్ మహేశ్వరి నరేందర్ లక్ష్మారెడ్డి లక్ష్మి యాదయ్య శ్రీరామ్ సంజీవ్ షఫీ బాలాజీ నరసింహ లక్ష్మమ్మ సమీరా ఆనంద అనిత మొగలప్ప మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# అతుకుల బొంతల కాంగ్రెస్ కులగణన

### - కేంద్ర జనకులగణన నిర్ణయము హర్షణీయం - రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే అంత తప్పుల తడకలే అని ఈ విషయంలో గొప్పలకు పోయిన కాంగ్రెస్ విధి విధానాలు ఎవరికి అర్థం కాని పరిస్థితిలో అతుకుల బొంతల మారిందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ హెద్దేవ చేశారు. రాష్ట్రంలో దాదాపు లక్షల చర్చిలున్నప్పటికి ఆ చర్చిలలో ప్రతి ఆదివారం ప్రార్థనలు జరుగుతున్నప్పటికీ ఒక్కరంటే ఒకరు క్రైస్తవులు రాష్ట్రంలో లేరన్న విధంగా రాష్ట్ర కులాల గణన సర్వే తప్పుడు లెక్కలు చూపడంతో అప్పుడే అర్థమైపోయిందని కాంగ్రెస్ అసమర్థ పాలన అర్థమన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు రాజ్యాంగానికి వ్యతిరేకంగా మతపరమైన రిజర్వేషన్లు చేసేదేలేదని కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రివర్యులు బల్లగుద్ది మరీ చెప్పినప్పటికీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ప్రభుత్వము మొండిగా ముస్లింలకు బీసీలలో రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ మరోసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వము వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన తప్పిదాన్ని చేసి ఒళ్ళు కాల్చుకుంది. ఇలాంటి తరుణములలో నేడు కేంద్ర ప్రభుత్వము క్యాబినెట్ కూర్చొని జన కుల గణనను దేశవ్యాప్తంగా చేయాలని నిర్ణయం తీసుకోవడం బడుగు బలహీన వర్గాలకు మరీ ముఖ్యంగా హిందువులలోని బీసీలు, ఎస్సీలు ఎస్టీలకు చాలా సంతోషకరమైన విషయం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంలో చాలా కూలంకషంగా రాష్ట్ర ప్రభుత్వ కులగణనలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, ప్రతిపక్షాలు మేధవులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను అన్నారు. ఇదేదో కేవలం కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం కారణంగానే కేంద్రం దిగి వచ్చిందని జబ్బలు చర్చుకుంటున్న కాంగ్రెస్ నాయకులు తమ పొరపాట్లను గుర్తించాలని ఈ విషయములో మరింక రాజకీయం చేయకూడదని హెచ్చరిస్తున్నాం అన్నారు.

# జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు

### - మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సం.ల జైలు శిక్ష రూ -25,000/- జరిమాన

### - పోలీసు అధికారులను అభినందించిన ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** రాత్రి ఇంటి ముందర నిద్రించే సమయంలో మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నోట్లో గుడ్డను కుక్కి అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్, సునీత ఈ రోజు తేది:01-05-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. కేసు యొక్క వివరాలు కొత్తకోట పోలీస్టేషన్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు చిన్ననాన్నమ్మ చనిపోవడంతో దిన కార్యాలలో పాల్గొనేందుకు పాఠశాల నుండి వచ్చిన మైనర్ బాలికపై అదే సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జి, చెన్నయ్య అనే వ్యక్తి ఒంటరిగా పడుకున్న అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు గ్రామానికి చెందినప్పటికీ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మదనాపురం మండల కేంద్రంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండేది ఈ సంఘటన ఫిర్యాదు దారు తేది:18-05-2021 రాత్రి ఒంటరిగా పండుకున్న మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు కొత్తకోట పోలీ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి కొత్తకోట ఎస్సై, నాగ శేఖర్ రెడ్డి, కేసు నమోదు చేయగా అప్పటి సీఐ, మల్లికార్జున్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు మేరకు సంఘటన జరిగిన ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు దిన కార్యాలను కానాయిపల్లి శివారులోని శివాలయంలో శివాలయంలో నిద్ర చేయుటకు వెళ్లారు అదే రోజు రాత్రి భోజనం చేసిన అమ్మాయి అత్త, మామ బాబాయి లతో కలిసి ఇంటి ముందు పడుకున్నారు. వారిని గుర్తించిన నేరస్తుడు చెన్నయ్య నిద్రపోతున్న అమ్మాయి దగ్గరికి వెళ్లి నోట్లో చున్నీ కుక్కి బలవంతంగా అక్కడనుండి తమ ఇంట్లోకి ఎత్తుకెళ్లి శారీరకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. నిద్రలో మేల్కొన్న మా మామ అత్త ఇరువురు లేచి అమ్మాయి కోసం వెతుకుతుండగా నేరస్థుడు భయంతో వదిలిపెట్టి పారిపోయాడు ఇది గుర్తించిన చుట్టు ప్రక్కన వారు తమ సమీప బంధువులు పోలీసులకు సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేశారు. దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి సీఐ, మల్లికార్జున్ రెడ్డి, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ, రాంబాబు, ఎస్సై, ఆనంద్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, కె, సత్యం, హెడ్ కానిస్టేబుల్, జి, మన్యం కొండ కోర్టు కానిస్టేబుల్, ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి, శ్రీనివాసచారి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# మేడే స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణ దగ్గర సిఐటియు జండా ఆవిష్కరణను ఆ సంఘం జిల్లా కార్యదర్శి బండమీది బలరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం అని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు .శ్రామికుని గౌరవించాలని, శ్రమను గుర్తించాలని శ్రమను ప్రోత్సహించాలని అప్పుడే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు .శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించడంలో ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీ వైజర్ తదితర అనేక పేర్లతో కనీస వేతనం అందించడం లేదని పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పర్మినెంట్ కార్మికుడు కాంటాక్ట్ కార్మికుడు చేసే పనిలో తేడా లేదు కానీ ఇచ్చే ఫలితములో ప్రభుత్వాలు యజమాన్యాలు వ్యత్యాసాలు చూపిస్తున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి జోగిని పోరాట సమితి నాయకులు హాజమ్మ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి సాయిలు, మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అరుణ, రాంలింగమ్మ ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

# టియు సిఐటిఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కులకై పోరాడాలని కార్మిక సంఘ నాయకులు పిలుపునిచ్చారు .గురువారం మేడే సందర్భంగా టియుసిఐ, టిఫ్‌టియు యూనియన్లు వేరువేరుగా మండల కేంద్రంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారి యూనియన్ జెండాలను ఎగురవేశారు .టియుసిఐ జిల్లా అధ్యక్షులు దేవదానం, టిఎఫ్టియు జిల్లా కార్యదర్శి యాదగిరి లు వేరువేరుగా మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగం గురించి ఎనిమిది గంటల పని చట్టం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మికులు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ,నేడు పరిశ్రమలు నడవాలంటే కార్మికుల చెమట చుక్కలే ప్రగతి రథాలని అలాంటి కార్మికులకు వారి చట్టాలను అమలు చేయకుండా ద్రోహం చేస్తున్నారని వారు తెలిపారు.పనికి తగ్గ వేతనం అందించాలని వారి డిమాండ్ చేశారు. ఉంద్యాల లాల్ కోట గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు సాంబశివుడు, కోళ్ల వెంకటన్న, చంద్రన్న, ఆర్ఆర్ మన్యం, కొండన్న రాజు బొజ్జన్న కొండన్న బాలరాజు కృష్ణయ్య, బీడీ కార్మికులు ప్రేమన్న, బాలరాజ్, రేణుక కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసిన వెంటనే దాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు గురువారం మండల పరిధిలోని బుద్ధారం పోలికే పాడు గోపాలపేట వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని అవసరమైతే అందుబాటులో ఉన్న డాక్టర్ల సహాయంతో ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు టాక్టర్లతో తరలించిన ధాన్యాన్ని ముందుగా దించుకోవాలని సూచించారు త్వరలోనే లారీల సమస్యలు తీరుతుందని అంతవరకు టాక్టర్లను వాడుకోవాలని తెలిపా రు లారీలు పెట్టడంలో కాంట్రాక్టర్ ఆలస్యం చేయవద్దని చెప్పారు కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీరు ఏర్పాటు చేయాలని రైతులకు నీడ కొరకు షెడ్డు ఏర్పాటు చేయాలని తెలిపారు మండల స్థాయి అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలని చెప్పారు అదనపు కలెక్టర్ వెంట తాసిల్దార్ తిలక్ రెడ్డి ఆర్ఐ యాదయ్య తదితరులు ఉన్నారు

## వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్**



**నర్వ మేజర్‌న్యూస్:** వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్వ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ తెలిపారు. నర్వ జిల్లా పరిషత్ పాఠశాలలో శిబిరంలో విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. నర్వ మండలంలో నర్వ, లంకాల, లక్కర్ దొడ్డి, జక్కనపల్లి గ్రామాల విద్యార్థులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విజ్ఞాన ఈ తరగతులలో ముఖ్యంగా విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధి పెంపొందించేందుకు కథలు చదవడం, రాయడం, పుస్తకాలు చదవడం, విలువలు విద్య, స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్, పెయింటింగ్ పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, చెస్, జికె, యోగ మొదలైన అంశాలను నేర్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వాలంటీర్‌గా బోధించడానికి ప్రతిభ కలిగిన వారు తమ పేర్లను నమోదుచేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా వేసవి కబడ్డీ శిక్షణ శిభిరం ప్రారంభం



**లింగాల, మేజర్ న్యూస్:** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో లింగాల హైస్కూలు క్రీడా మైదానంలో గురువారం వేసవి కబడ్డీ శిక్షణ శిభిరాన్ని సీనియర్ క్రీడాకారుడు నల్లగొండ పెంటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి విద్యార్థులు ఎండలో తిరగకుండా ఉదయం వేళలో ఈ కబడ్డీ శిభీరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు అలవారుతాయని అన్నారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని క్రమశిక్షణతో మెలుగుతూ కోచ్ చెప్పే మెలుకువలను నేర్చుకొని క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడా సామాగ్రి ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు. క్రీడాల వల్ల శారీరక దారుఢ్యం మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. తల్లిదండ్రులు వేసవి కాలంలో ఎండకు తిరగడం వల్ల కలిగే అనర్థాలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరిస్తూ పిల్లలను సకాలంలో శిబిరానికి పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కోచ్ అబ్దుల్లా, లయన్స్ క్లబ్ మండల్ ప్రెసిడెంట్ కొత్త రామకృష్ణ,పిఈటీ కంప హరీష్, పిఈటీ ప్యారం నవీన్, సీనియర్ ప్లేయర్స్ కావేటి ప్రశాంత్, గాలేటి సంతోష్, శివ గౌడ్, నరసింహ, గ్రౌండ్ వాకర్స్ ప్రశాంత్, బోయపాటి కృష్ణ, వడ్యా రాజు పాల్గొన్నారు.

# డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయిస్తాం..

**- రెవెన్యూ. రికవరీ కింద కేసులు నమోదైన రైస్ మిల్లులకు వరి ధాన్యం కేటాయించలేము**
**- డిఫాల్ట ర్ 25 శాతం బ్యాంకు గ్యారెంటీతో ధాన్యం కేటాయిస్తాం**
**- ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా 5000 వేల బస్తాల దొడ్డు రకం ధాన్యాన్ని దించుకోవాలి**
**- సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సన్న బియ్యం తో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లర్లు మిల్లు అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యాసంగి సీజన్లో సన్నవడ్లతో పాటు కొంతమంది రైతులు దొడ్డు వడ్లు సైతం పండించారని ఇది దాదాపు జిల్లాలో దాదాపు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందన్నారు. అందువల్ల సన్న వడ్లతో పాటు ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు 60 శాతం దొడ్డు రకం, 40 శాతం సన్న రకం వడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాం లోడ్ ను త్వరగా దించుకొని లారీలను తిరిగి పంపించాలని ఆదేశించారు. ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయి ఉన్న మిల్లర్లు 25% బ్యాంక్ గ్యారంటీ అఫిడవిట్ విధిగా ఇవ్వాలని అదేవిధంగా డిఫాల్ట్ లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. గత సీజన్ సంబంధించి సీఎంఆర్ రైసు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటివరకు జిల్లా నుంచి 56శాతం పూర్తికాగా ఇంకా 44 శాతం ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ డిఎం జగన్మోహన్, మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు పాల్గొన్నారు

# క్రీడలను ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు

**- జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పీ వెంకటేష్**



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ యన్.పీ వెంకటేష్ తెలిపారు. తెలంగాణ క్రీడల ప్రాధికార సంస్థ క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమం కోసం పనిచేస్తుంది. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశానుసారం మే 1 తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 14 సంవత్సరాలలోపు బాలబాలికలకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా యువజన క్రీడల శాఖ అధికారి ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రాధికార సంస్థ శా ట్స్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు నందు 10, పట్టణ స్థాయి నందు 21 వేసవి క్రీడల శిబిర కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 31 శిక్షణ కేంద్రాలలో ఉదయం సాయంత్రం శిక్షకులు సీనియర్ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆటలు ఆడడం వల్ల శారీరక, మానసిక, సామాజిక, ఆరోగ్యాలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. క్రీడలు ఆడడం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులోకి వస్తాయి మరియు ఉబకాయం ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా కండరాలు బలంగా మారుతాయి, శరీర సమన్వయం మెరుగుపడుతుంది. తెలంగాణ క్రీడల ప్రాధికార సంస్థ అనేది తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ బి.అనిత, మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు అహ్మద్ జాకీర్ అడ్వకేట్, మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి ఈ. కురుమూర్తి గౌడ్, జిల్లా వివిధ క్రీడల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడల శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

**- ఎడ్ల బండ్లకి, ట్రాక్టర్లకు దారివ్వండి రైల్వే అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో రైతులు తమ వ్యవసాయ భూములలోకి రైతులు వెళ్ళడానికి రైల్వే అధికారులు నిరాకరించడంతో రైతులు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని ఆశ్రహించడం జరిగింది.ఈ విషయమై ఎమ్మెల్యే జాంపల్లి గ్రామాన్ని చేరుకొని రైల్వే ట్రాక్ ను పరిశీలించి, రైల్వే ట్రాక్ వెంబడి దాదాపు రెండు వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రలకు రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో వెళ్ళడాన్ని రైల్వే అధికారులు నిరకరించడం సరైంది కాదని రైల్వే ఉన్నత అధికారులతో మాట్లాడి రైతుల పట్ల న్యాయంగా వ్యవహారించాలని రైతులను తమ వ్యవసాయ క్షేత్రాకు వెళ్ళడానికి ఎటువంటి ఆటంకాలు చేయవద్దని కోరారు.రైల్వే అధికారులు స్పందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ప్రత్యేక దారిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలా సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జాంపల్లి గ్రామస్తులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, మే 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# పియు పీజీ కాలేజీలో ప్రశాంతంగా ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ పరీక్షలు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ పరీక్ష కేంద్రంలో ఐదు సంవత్సరాల ఇంటిగ్రేడ్ కెమిస్ట్రీ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. క్యాంపస్ విద్యార్థులతో పాటు జడ్చర్ల విద్యార్థులు మెడిసినల్ కెమిస్ట్రీ పరీక్షలు రాస్తున్నారని పరీక్షలనియంత్రణ అధికారి డా రాజ్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్ తనిఖీ చేశారు.చూచి రాతకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యార్థులను హెచ్చరించారు . చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,పరీక్షల నియంత్రణ అధికారితో పాటు పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## ఆస్థి పన్ను చెల్లింపు గడువు పెంపు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను 2025-26 సం. ముందస్తు చెల్లించిన వారికి 5 శాతం డిస్కౌంట్ తో మే 7 వరకు పొడిగించామని మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ పౌరులు సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## విజయంతమైన నేత్ర వైద్య శిబిరం



**కోస్గి మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ కోస్గి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు. గురువారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరానికి మండల పరిధిలోని 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 25 మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచంద్ర యాదవ్, జిల్లా వైస్ క్యాబినెట్ బెజ్జు వెంకట్రాములు, లయన్ వెన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ సమ్మర్ క్యాంపు ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో ఫుట్బాల్ సమ్మర్ క్యాంపు ను గురువారం ఉదయం ప్రారంభించారు ఈ యొక్క సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిడి సురేందర్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో సుధీర్ కుమార్ సీనియర్ క్రీడాకారులు నిఖిల్ యాదవ్ సందీప్ రవి అంజి విష్ణు తదితరులున్నారు

## కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోసియేషన్



**గద్వాల మేజర్న్యూస్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ %ಡ% హెల్పర్స్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఇందిర ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని కలిసి శాలువా కప్పి పూలగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపినారు. అంగన్వాడీ పాఠశాలలకు మే నెలంతా సెలవులు ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కీ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదలు తెలిపి, గద్వాల ఎమ్మెల్యే కి గద్వాల జిల్లా లోని మిగతా సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరారు. 30 ఏళ్ళ చరిత్రలో మొదటి సారి చిన్న పిల్లల దృశ్య ఎండలు ఎక్కువ ఉండడంతో మధ్యాహ్నం ఇండ్లకు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఏర్పడతాయని ఈ విషయాన్నీ గ్రహించిన ప్రభుత్వం పెద్ద మనసుతో మే నెల మొత్తం సెలవులు ప్రకటించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి వెంకటరమమ్మ, సభ్యులు శాంతి, లక్ష్మి,రేణుక, శ్రీదేవి, సుమయిర బేగం, శోభ, గాయత్రి, గీత, శోభారాణి, మోహన, కాంతమ్మ, గౌరీ, పుష్ప, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

### - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు - నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల మేజర్న్యూస్:** జిల్లాలో ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పి నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ల వారిగా గత నెలలో నమోదు అయిన కేసులు, యుఐలో ఉన్న కేసులను పరిశీలించారు. అందుకు సంబంధించి కేసు దర్యాప్తు లో పారదర్శకంగా విచారణ చేపట్టాల్సిన అంశాల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ . రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లా లో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసుల వివరాలు పరిశీలించారు. ఇట్ అండ్ రన్ కేసులలో మిగిలిన కేసులలో ట్రెస్ ఔట్ కానీ వాహనాలను గుర్తించి కేసులను చేదించాలని సూచించారు, ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చోట బారికేడ్స్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు. రోజు విస్తృతంగ వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చేపట్టాలని అన్నారు. షి టీం, కళా బృందం ద్వారా ట్రాఫిక్ నియమాల పై అవగాహణ కల్పించాలని, పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాహనాల డ్రైవరు లకు కూడా అవగాహాన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సిటిఎన్ఎస్ 2.0 వర్షన్ పై ప్రతి ఒక్కరు అవగాహాన పెంచుకోవాలని అన్నారు, పోలీస్స్టేషన్ పరిదిలో బీట్ గస్తీ ల సంఖ్య పెంచి ఎట్టి పరిస్థితుల్లో ప్రాపర్టీ నేరాలు జరుగకుండ పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రాపర్టీ సంబంధిత కేసులలో ప్రత్యేక కార్యాచరణ తో కేసులను ఛేదించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలు ఉండాలనీ , పని చెయ్యని వాటిని పునరుద్ధరించాలని సూచించారు. నమోదు అయిన కేసులలో నిందితుల అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ ,యువ్ ఐ కేసులలో పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టు లో చార్జి షీట్ వెయ్యాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో గౌరవం తో మెలిగేలా రిసెప్షన్ సిబ్బంది కి ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని, కోర్టు అధికారులతో రోజు మాట్లాడుతూ కోర్టు లో సంబంధిత కేసుల వివరాలు అప్డేట్ అవుతూ ఉండాలనీ సూచించారు. ఈ సమవేశం లో డి .ఎస్పీ మోగిలయ్య , ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు, ఆర్ ఐ వెంకటేష్, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డీ ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన కల్వాల్ హై స్కూల్ విద్యార్థులు






**నర్వ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నర్వ మండలం లోని కల్వాల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థినిలు పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో స్కూల్ టాపర్ గా 600 మార్కులకు, సిపూర్ గ్రామానికి చెందిన బి.మహేశ్వరి 533 మార్కులు, కల్వాల్ గ్రామానికి చెందిన పి.జయప్రకాష్ 532 మార్కులు, ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఏ.మహేష్ 527 మార్కులు, కాల్వాల్ గ్రామానికి చెందిన వై. ఐశ్వర్య 508 మార్కులు సాధించి స్కూల్ తపర్గా నిలిచారు. పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థుల్లో 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనరని ప్రధానోపాధ్యాయులు మహ్మద్ బషీర్ హమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దీటుగా నిలిచారని అన్నారు. కష్టమైన ఇష్టంతో చదివితే భవిష్యత్తులో అందనంత ఎత్తుకు ఎదుగుతారని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో ఇంకా మంచి చదువులు చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,స్కూల్ కి పేరు తీసుకురావాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల కంటే, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించే సత్తా, మా కల్వాల్ హైస్కూల్లో ఉన్న ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. కల్వల్ హై స్కూల్ పరిధిలో ఉన్న వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులుకు, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అన్ని వసతులు కలవు, ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా మా పాఠశాలలో విద్యాబోధన అందించే సత్తా మాలోన ఉందని, దీని గమనించి తల్లిదండ్రులు వచ్చే సంవత్సరం విద్యార్థులను కల్వాల్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ బషీర్ అహ్మద్ కోరారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు అభినందించారు.

# కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడింది నిరంజన్ రెడ్డి

### - కార్మికుల సంక్షేమమే పరమావధిగా కె.సి.ఆర్ పాలన - గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** కార్మికుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యములో స్థానిక రాజీవ్ చౌరస్తా మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణములో బి.ఆర్.యస్ కార్మిక విభాగాలు అయిన హమాలీ,ఆటో,తోపుడు బండ్ల,చాటకూలి, దడవాయి, మత్సకార్మిక, నాయిబ్రహ్మణ,ఆర్.టి.సి కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశాయి. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్, గంధం.పరంజ్యోతి,ఉంగ్లం. తిరుమల్ తదితరులు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ, నిరంజన్ రెడ్డి,రావుల చంద్రశేఖర్ రెడ్డి అనుక్షణం కార్మిక సంక్షేమం కోసం తపించేవారని వారికి కమ్యూనిటీ హాల్స్,వ్యక్తిగత అవసరాలు తీర్చారని అందుకే అధికారం లేకపోయినా కార్మికులు అండగా నిలిచారని అన్నారు.రాబోవు కాలములో మళ్ళీ కె.సి.ఆర్, నిరంజన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని హామీ ఇచ్చారు.అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాత్య నాయక్, బండారు.కృష్ణ,డ్యానియల్, ఇమ్రాన్, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్,సయ్యద్. జెమీల్ ,నందిమల్ల. రమేష్,సునీల్ వాల్మీకి,ఎ. కే.పాషా, హారిఫ్, జె.శ్రీనివాసులు,పెద్ద ముక్కల.రవి, నీలస్వామి,కార్మిక సంఘాల నాయకులు రాములు, చంద్రయ్య, బోలెమోని.కృష్ణయ్య,అశ్విని కుమార్,తాత రాములు,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు మక్సోద్దీన్ అహ్మద్ జాకీర్ అడ్వకేట్ కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ చైర్మన్గా మక్సుద్ బిన్ అహ్మద్ జాకీర్ నియమించిన నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో అయినను ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి వెంకటేష్ మాట్లాడుతూ ఆయన జిల్లా బాస్కెట్ బాల్ కు చేసిన కృషి సేవలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్ గా ఎంపిక కావడం చాలా సంతోషమైన విషయమని తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. మరిన్ని పదవులను సాధించి జిల్లా క్రీడాకారులకు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా మార్కెట్ చైర్ పర్సన్ బి. సునీత, డి. వై .ఎస్ .ఓ శ్రీనివాస్, మహబూబ్ నగర్ వివిధ క్రీడల అధ్యక్ష కార్యదర్శులు బాల రాజయ్య, దామోదర్ రెడ్డి, వాడేన్న, జగన్మోహన్ గౌడ్, వేణుగోపాల్, రజినీకాంత్, మీరు హర్షద్ అలీ, కురుమూర్తి గౌడ్, మహమ్మద్ జియా ఉద్దీన్, సయ్యద్ షరీఫ్ అలీ, శ్రీను, మహమ్మద్ ఇలియాస్, కే సుభాన్ జి, ఫారూక్ మొకరం, వై శ్రీకాంత్, సునీల్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, వ్యతిరేక లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి
## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్



**లింగాల, మేజర్ న్యూస్:** 8 గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ విమర్శించారు. గురువారం మండల కేంద్రమైన లింగాలలో సిఐటియు ఆధ్వర్యంలో 139వ మే డే సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు హరిత, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు మంజుల, శాంతమ్మ ,హమాలి యూనియన్ నాయకులు మల్లయ్య తదితరులు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల: మండల కేంద్రంలో మేడే సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి పోచమ్మ చౌరస్తా సిఐటియు జెండా వరకు ర్యాలీ తీయడం జరిగింది అనంతరం సిఐటియు జండా ఆవిష్కరణ చేసిన సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిఐటియుమండల కార్యదర్శి చింతల నాగరాజు. మండల నాయకులు కేసు మల్ల సైదులు.కంచేహుస్సేన్. హమాలి కార్మిక సంఘం నాయకులు రేణు బాబు. జహంగీర్. తిరుపతయ్య. బాలకృష్ణవివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో వనపర్తి లో ఘనంగా మేడే ఉత్సవాలు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ ఏఐటియూసీ ఆధ్వర్యంలో ఏడు కేంద్రాలలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యదర్శి విజయరాములు, ఎం సి హెచ్ వద్ద అధ్యక్షుడు శ్రీనివాసులు మెడికల్ కాలేజీ వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఫుట్ స్నేహ ఫుట్ పాత్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ నాయకులు శాంతన్న, కర్రెమ్మ గుడి వద్ద సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, శ్రీనివాసపురం రోడ్డు లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వి నాదం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యూనియన్ అధ్యక్షుడు గంధం శీను, మెడికల్ కాలేజ్ వద్ద ప్రిన్సిపల్ కిరణ్మయి ఎం సి హెచ్ దగ్గర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పతాకాలను ఆవిష్కరించారు. కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, చిన్న కురుమన్న,గంధం శీను, పృథ్వి నాదం, వరుణ్, జయమ్మ, శిరీష, జ్యోతి, బాలరాజు, వెంకటమ్మ, రమణ,రాంబాబు,పల్లె స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు..



**వెల్దండ, మేజర్న్యూస్:** మండలకేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 110 4 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను వెల్దండ సెక్షన్ లీడర్ బంగారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యూనియన్ కార్మికులు భారీ ర్యాలీ తీశారు అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ముఖ్యఅతిథిగా పాల్గొని 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 1104 యూనియన్ అతిపెద్ద యూనియన్ గా అవతరించిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు విజయభాస్కర్. ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, సబ్ డివిజన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి కార్యదర్శి లక్ష్మణ్ నాయక్. వెల్దండ సెక్షన్ కార్మికులు. మల్లేష్. విక్రమ్ రెడ్డి. కృష్ణయ్య. యాదయ్య.శ్రీను. సాంబ శివుడు. లస్కర్. లక్ష్మణ్. మాధవులు. వెంకటపతి. రవీందర్. సాంబశివుడు.మల్లేష్ యాదగిరి. నగేష్.కృష్ణారెడ్డి. కృష్ణయ్య . అంజయ్య ఉన్నారు

## రామన్ పాడులో ఘనంగా మే డే ఉత్సవాలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం రామన్ పాడు గ్రామంలో ఘనంగా మేడే ఉత్సవాలు కార్మికులు కర్షకులు జరిపారు. కార్మిక సంఘం ప్రెసిడెంట్ మొగిలన్న జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కార్మికునికి కర్షకునికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులు అందరూ ఐక్యమత్యంగా ఉండి పనికి సరైన వేతనం రావాలి ప్రతి ఒక్క కార్మికులు ఎవరికి ఏమి ఆపద వచ్చినా అందరం కలిసిమెలిసిగా ఉండి ప్రోత్సహించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, చాపల శ్రీధర్ రెడ్డి,మేకల వెంకటస్వామి, టీఎంఎస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి ఆంజనేయులు, హమాలి సోదరులు రైతులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**పాలమూరు మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో మేడే ఉత్సవాలను ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి సీపీఎం జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ రాములు, కార్యదర్శివర్గ సభ్యులు కిల్లె గోపాల్, ఎన్ కురుమూర్తి, సీనియర్ నాయకులు కలమంద రామదాసు,జిల్లా నాయకులు బి చంద్రకాంత్, జి రాజ్ కుమార్, కమర్ అలీ పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మికుల దినం మేడే మండల కేంద్రంలో మండల భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది.మొదట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం మండల భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన స్థలంలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రంగయ్య జండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాదెమోని నరసింహులు మే డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతయ్య,మాజీ ఏఎంసి చైర్మన్ నరసింహ చారి,ప్రతాప్ కోట్ల రాజేష్,కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,కోళ్ల నరసింహులు, చిర్ర సత్యం,దేవని ఆనంద్,ఎరుకలి రాము,బంక అంజనేయులు, బంక వెంకటయ్య, పోమాల నరేష్,పొట్టి ఆంజనేయులు, మంగేష్ నాయక్, మరికంటి నరసింహులు, మండల పరిధిలోని భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రంలో ఘనంగా మే డే ఉత్సవాలు..



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కోస్గి విద్యుత్ ఉప కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మే డే ఉత్సవాల సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం లో కార్మికులు అందరూ ఏకతాటిపై నిలిచి కార్మికుల హక్కులను కాపాడాలని అన్నారు .కార్మికుల హక్కులను కాపాడాలని, కార్మికుల పనికి తగిన వేతనాలు అందించాలని కోరారు. విద్యుత్ సంస్థలో కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు.అనంతరం కోస్గి విద్యుత్ ఉప కేంద్రంలో కార్మిక జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక నాయకులు అరుణ్ కుమార్, రాంచందర్,విజయ్,బసి రెడ్డి మోహన్,రాములు నాయక్, మల్కయ్య. రమేష్ గౌడ్. సంజీవ్ గౌడ్. దస్తయ్య. వెంకటేష్, రాములు. తిరుపతయ్య. రాజు నాయక్, రఘు, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకల సందర్భంగా గండీడ్, సల్కర్ పేట్,రంగారెడ్డి పల్లి, బల్బురంగొండ,వెన్నచేడ్ గ్రామాలలో సిఐటియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కురుమయ్య, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సలీం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, సిఐటియు జిల్లా అధ్యక్షులు జూలపల్లి నర్సింలు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, మహబూబ్నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య, మోహన్ నాయక్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మహేందర్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే సంబరాలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో గురువారం సిఐటియు, ఏ ఐ టి యు సి, టి యు సి ఐ ఆధ్వర్యంలో వేరువేరుగా 139 వ, మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న జి ఎస్ స్తూపం నుంచి సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో ఉన్న సిపిఎం పార్టీ జెండా కట్ట దగ్గర సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి. వెంకటేష్ ఎర్రజెండాను ఎగరవేశారు. అలాగే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన జెండా కట్ట దగ్గర పురపాలక కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. ప్రభాకర్ ఎర్రజెండాను ఎగరవేశారు. జిఎస్ స్తూపం దగ్గర సిఐటియు జెండా కట్ట దగ్గర సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.ఎన్. రమేష్ మే డే సందర్భంగా ఎర్రజెండాను ఎగరవేశారు. అలాగే ఏఐటీయూసీ జిల్లా నాయకుడు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగరవేశారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకు దగ్గర టి యు సి ఐ జెండా కట్ట దగ్గర తెలంగాణ ప్రగతిశీల బీడీ కార్మిక సంఘం నాయకుడు సామెల్ ఎర్రజెండాని ఎగరవేశారు. అమరచింత మండలంలోని వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

## మే డే సందర్భంగా కార్మికులకు సన్మానం



**మక్తల్ మేజర్ న్యూస్ :** 139 వ ,మే దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం మక్తల్ మున్సిపాలిటీ లో పనిచేసే 70 మంది కార్మికులను, గంజిలో పనిచేసే 30 మంది హమాలీలను వారు చేస్తున్న కష్టమైన శ్రమను గుర్తించి, వారిని గౌరవించాలని ఉద్దేశంతో 100 మంది కార్మికులను మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి యు సి ఐ, అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యాయుడు నర్సప్ప, మక్తల్ మున్సిపాలిటీ నాయకుడు కె.రాములు, జి.కిష్టయ్య ,జి .రాజు,శంషుద్దీన్, అనిల్, లింగన్న ,రామలింగప్ప మునెమ్మ ,వందమంది మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి. కార్మిక సంఘం నాయకులు సాయిలు



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కార్మిక సంఘం నాయకులు సాయిలు తెలిపారు. మే 1 న( మే డే)కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న బూరుగుపల్లి గ్రామపంచాయతీలో కార్మికుల సంక్షేమ జెండా ఆవిష్కరించి కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో, కర్రోళ్ల సాయిలు, వెంకటయ్య ఉప్పరి శీను ,కనకప్ప, శ్రీకాంత్ ,వడ్డే నారాయణ, బండి వెంకటయ్య ,వడ్ల శ్రీనివాసులు, కావాలి రాజు ,శ్రీనివాసులు ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతి దారుణ హత్య



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సంచలనం సృష్టించిన యువతి దారుణ హత్య మండల పరిధిలోని కాకర్జాల గ్రామ శివారులో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం మల్లెబోయినపల్లి గ్రామానికి చెందిన కావలి గీతాంజలి గత 3సంవత్సరాల క్రితం అప్పన్నపల్లి గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరగగా,గత 2సంవత్సరాల క్రితం రాజుతో విడిపోయి జడ్చర్లలో నివాసముంటుంది. మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన శ్రీరాం నరేష్ తో పరిచయం ఏర్పడి,సహజీవనం చేశారు.ఇరువురికి ఒక కూతురు జన్మించింది.గత కొంతకాలంగా నరేష్ గీతాంజలి పట్టించుకోవడం లేదని,ఈనెల 29వ తేదీన గీతాంజలి నరేష్ గ్రామమైన కొల్లూరుకు వచ్చి కాపురం గురించి మాట్లాడారు. పెద్దలు తర్వాత రోజు మాట్లాడదామని చెప్పగా నరేష్ గీతాంజలి ద్విచక్ర వాహనం పైన ఎక్కించుకొని మండల పరిధిలోని కిషన్ గూడా,కాకర్జాల గ్రామాల మధ్య గీతాంజలి కళ్ళల్లో కారంపొడి చల్లి కత్తితో పొడిచి చున్నితో ఉరివేసి హత్య చేశాడని,గీతాంజలి తల్లి నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఆడకూతురు పెండ్లికి ఆర్థిక సాయం అందించిన రాఘవేందర్ నాయక్.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** సింగమ్మ గూడ తాండ గ్రామ పంచాయతీ లో సభావత్ వాల్సింగ్ కూతురు స్వాతి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువనేత రాఘవేందర్ నాయక్,మాజీ ప్రజా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి స్థలం అనుమతి ఇవ్వాలని వినతి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ స్థానిక సంత బజార్ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం, అనుమతి కేటాయించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసినారు. ధన్వాడ హిందూ ఐక్య సంఘాల నాయకులు సంద రవి ముదిరాజ్, చక్రి ముదిరాజ్, కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, వీరేష్ గౌడ్,నీరటి నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర.కౌకుంట్ల.నూతన జర్నలిస్టు మండల కమిటీ ఎన్నిక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గురువారం నాడు దేవ రకద్ర మండల కమిటీ ఎన్నిక దేవరకద్ర %డ% కౌకుంట్ల మండ లాల జర్నలిస్టు గౌరవ అధ్యక్షులుగా రమేష్ చారి, ప్రాణేష్, అధ్యక్షులుగా ఎండి షఫీ, ఉపాధ్యక్షులుగా ఎల్ల స్వామి, కోశాధికారిగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా. పి శ్రీనివాసులు, కార్యదర్శిగా మీర్జా వసీం బేగ్, కార్యవర్గ సభ్యులుగా. శీను. సంతోష్ అశ్వక్.హుస్సేన్.మహ్మద్ ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి ఎంపీడీవో తాసిల్దార్ ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపి తాసిల్దార్ ఎంపీడీవో ఘనంగా శాలువతో ఘనంగా సన్మానం చేశారు..

## మేడే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం

### సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోనీ మున్సిపల్ కార్యాలయం ఆవరణ దగ్గర సిఐటియు జండా ఆవిష్కరణను ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం అని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శ్రామికుని గౌరవించాలని,శ్రమను గుర్తించాలని శ్రమను ప్రోత్సహించాలని అప్పుడే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు.శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించడంలో ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు.కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, డైలీ వైజర్ తదితర అనేక పేర్లతో కనీస వేతనం అందించడం లేదని పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కర్రెం కృష్ణ, ఆర్ పి యూనియన్ జిల్లా నాయకురాలు ఎన్ జ్యోతి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి విజయలక్ష్మి, మంజుల అమాలి యూనియన్ నాయకులు వెంకటప్ప తాయప్ప వెంకటేష్, మున్సిపల్ కార్మికులు జాకీర్, అనిత, మున్సిపల్ పట్టణ నాయకులు మూర్తి, వెంకటగిరి, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సిపిఎం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 11 0 4 యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో గురువారం మేడే ఉత్సవాలను వివిధ కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీతోపాటు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్110 4 యూనియన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసి ఘనంగా మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు శివరాములు బాలస్వామి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ ఎలక్ట్రిసిటీ యూనియన్ 1104 యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ విద్యుత్తు శాఖ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ తమ హక్కుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతయ్య శ్రీనివాస నాగేంద్ర రాజశేఖర్ కళ్యాణ్ జావిద్ శీను సుజావద్దీన్ రాజు ఆంజనేయులు పాండు లింగమయ్య శీను దయాకర్ శేఖర్ కృష్ణ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం .

### సిఐటియు జెండా ఆవిష్కరించిన సంఘం జిల్లా నాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని పేదిరిపాడ్ చౌరస్తాలో జండా ఆవిష్కరణను సిఐటియు సంఘం జిల్లా నాయకురాలు శశికళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మొహ్మద్ అలీ, జిల్లా కమిటీ సభ్యులు అశోక్ హాజరై మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం అని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిద్దామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శ్రామికుని గౌరవించాలని, శ్రమను గుర్తించాలని శ్రమను ప్రోత్సహించాలని అప్పుడే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించడంలో ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు పుష్ప, లక్ష్మీ, హమాలి సంఘం నాయకులు మల్లేష్, గోపాల్, పెంటర్ సంఘం నాయకులు కృష్ణ, కిటు, మండల రైతు సంఘం నాయకులు హనుమంతు, విఓఏ ల సంఘం డి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139వ మేడే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తానందు 139,వ మే డే జండా ఎగరవేయడం జరిగింది. గద్వాల కృష్ణవేణి చౌరస్తా నందు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కోళ్ల అంజి అధ్యక్షతన ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, నవీద్ హైమద్ హలీం రామకృష్ణ రిత్విక్ సాత్విక్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఎండాకాలంలో కార్మికుల దాహం తీర్చేందుకు జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రోజు చలివేంద్రాన్ని కార్మిక శాఖ జిల్లా అధికారి మహేష్ కుమార్ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్మిక శాఖ అధికారి మహేష్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల అడ్డలో కార్మికులకు త్రాగునీటి వసతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు కార్మిక శాఖ ఆధ్వర్యములో నేడు చలివేంద్రం ప్రారంభించడం జరిగింద న్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందువల్ల కార్మిక శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. మే నెల మొత్తం చలివేంద్రం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ చలివేంద్ర ప్రారంభ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కార్మిక శాఖ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ తిలక్ కంప్యూటర్ ఆపరేటర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి వి.శ్రీనివాస్




**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్మికుల యొక్క చట్టాల గురించి వివరించారు. కార్మికులందరూ లేబర్ కార్డు,ఇస్రం కార్డు ప్రతి ఒక్క కార్మికుడు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్డుల వల్ల ప్రభుత్వం యొక్క సదుపాయాలని వినియోగిం చుకోవచ్చు అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని మీసేవ కేంద్రం ఉపయోగించుకోవాలన్నారు. వారి యొక్క సమస్యలను దరఖాస్తు రూపంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు అందచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్,మోయిన్ పాషా అడ్వకేట్లు వి.రాజేందర్, బి.శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి, పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికులు ఏకం కావాలి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మే డేను పురస్కరించుకొని కార్మిక సంఘాల నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమలు నిర్వహించారు. ఆయా కార్యక్రమలలో నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని వారు వాపోయారు. రెక్కాడితే గాని డొక్కా నిండని జీవన విధానం నేటికీ కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శివరాములు, భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు మేస్త్రి అంజయ్య వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి ఈఎస్ఐ ఆస్పత్రి

**- కార్మికులను కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాకు ఈఎస్ఐ వైద్యశాల మంజూరైనట్లు వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి తెలిపారు వనపర్తి మున్సిపల్ కార్మికులను సన్మానించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ఈస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మేడే. ..కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను శాలువల తో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో లక్షలాదిమందికి నిరంతరాయంగా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు ప్రశంస నీయమని పేర్కొన్నారు సిబ్బంది కొరత తీర్చేందుకు కొత్త నియమకాలను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు మున్సిపల్ చట్టం ప్రకారం కార్మికులకు అందించే ప్రతిబెనిఫిట్‌ను అందేలా చూస్తామని ఎమ్మెల్యే సూచించారు అనంతరం వనపర్తి పట్టణం బసవన్నగడ్డ లో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆటో యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, లైట్ మరియు హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను కేటాయించడం జరిగింది

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**

**గద్వాల మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఇతర వివరాలకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8688921546 ను సంప్రదించాలని సూచించారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 126 విస్తీర్ణం20 ఎకరాలలో. 240 కోట్లతో త్వరలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ రామ చంద్ర, డి ఈ రాము, సర్వేయర్ రాజన్న, ఆర్ఐ రాములు, సర్వేర్ అసిస్టెంట్ ఆశప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కుమార్, మొహమ్మద్ ఫయాజ్, తదితరులు ఉన్నారు.

## చెత్తపై చిత్తశుద్ధిలేని మునిసిపల్ అధికారులు




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని 9 వ వార్డ్ మర్లు బ్రైట్ పాఠశాల ముందు చెత్త తోపుడు బండిలో చనిపోయిన పంది కొక్కు ఉండడంతో దుర్గంధం తో కాలనీ వాసులు ఇబ్బందిపడుతున్నారు. పలుమార్లు మునిసిపల్ జవాన్లకు సమాచారం ఇచ్చిన ఫలితం లేదు. మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరగా చెత్తను తొలగించాలన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పిఏసిఎస్ ద్వారా ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** గత ప్రభుత్వాలు రైతులను గాలికొదిలేశాయని రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రైతును రాజును చేసే దిశగా రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా ఖానాపూర్ గ్రామానికి వచ్చినందుకు ఖానాపూర్ గ్రామస్తులు ఇంత పెద్ద సంఖ్యలో ఘనస్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని 2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసి సత్తా చాటామని తెలిపారు అదేవిధంగా రైతులకు నాలుగు ఎకరాల లోపు రైతు భరోసా ఇచ్చామని తెలిపారు రైతు భరోసా కు మించిన పథకం వరికి కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం రైతులు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని రైతు భరోసా డబ్బులకంటే పంట పండించిన రైతుకు బోనస్ డబ్బులు అధికంగా వస్తున్నాయని గుర్తు చేశారు ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు అనంతరం ఖానాపూర్ గ్రామంలో పర్యటించి గ్రామ స్థితిగతుల గురించి తెలుసుకున్నారు ఖానాపూర్ గ్రామంలోని పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి వెంకటయ్యను పరామర్శించారు కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్ పార్టీ మండలాధ్యక్షులు మిద్దె రాములు ప్రత్యేక అధికారి నీతి రెడ్డి డైరెక్టర్లు వెంకటస్వామి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్ అల్లిపూర్ వెంకటస్వామి మస్కూరి బంగారయ్య జగ్గం రామకృష్ణ హనుమంత్ రెడ్డి వంగ రామన్ గౌడు బోనమోని వెంకటయ్య ఎడ్ల బాలయ్య ఎడ్ల బాలరాజు గౌండ్ల సుధాకర్ మిద్దె చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# కులగణన పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకం

**- బీజేపీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ - కులగణనతో పాటు జనగణన కు శ్రీకారం**





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రగతికి కులగణన పునాది వంటిదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ అన్నారు. మహబూబ్ నగర్ లోబీజేపీ కార్యాలయంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటోకు భండారి శాంతికుమార్ పూలాభిషేకం చేసిన అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. శాంతి కుమార్ మాట్లాడుతూ ,కులగణనతో పాటు జనగణనను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి అంటే ఆర్థిక అసమానతలను తొలగించడమే అభివృద్ధి అని ఆయన వివరించారు. 1931 కంటే ముందు వరకు అంటే 1881 నుండి 1931 మధ్య కాలంలో బ్రిటిష్ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణనను కూడా చేసి జనాభా లెక్కలతో మహిళలు ఎంత మంది, పురుషులు ఎంత మంది, వెనకబడిన వారు ఎంతమంది అని తెలుసుకున్నారని శాంతికుమార్ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దిక్కుమాలిన రాజకీయాలు చేస్తూ కులగణన గురించి ఆలోచించలేదని ఆయన ఘాటుగా ఆరోపించారు. మతపరమైన రిజర్వేషన్లు వద్దని చెప్పినా ముస్లింలను కూడా బీసీల కింద గుర్తించి కులగణన యొక్క లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తారుమారు చేసిందని శాంతికుమార్ విమర్శించారు. రాజ్యాంగంలోని అధికరణ 246 ప్రకారం " గణన " అనేది కేంద్ర జాబితాలో 69 వ అంశంగా ఉందని, అందువల్లన జనగణన, కులగణన బాధ్యతను పూర్తిగా కేంద్రం పరిధిలోనిదని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన వివరించారు. భారతదేశం మరింత అభివృద్ధి పథంలో నడిచేందుకు ఈ కులగణన కీలకమైనదని శాంతికుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మాకుల బాలరాజూ, మాజీ కౌన్సిలర్ చెన్న వీరయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబి రాజు, నాగరాజు, పిల్లి సూర్యనారాయణ, కౌకుంట్ల ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్, మంగలి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో నారాయణపేటజిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలా ఫెయిల్ కావడం జరిగిందో విశ్లేషించుకోవాలన్నారు. ప్రతివారం సబ్జెక్టుల వారిగా పరీక్షించుకోవాలన్నారు. డిసెంబర్ నుండి పరీక్షలు అయ్యేవరకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కలెక్టర్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో అభినందించి, శాలువాలతో సత్కరించారు. జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, విద్యాశాఖ అధికారి, గోవిందరజ్, మైనారిటీ అధికారి రషీద్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, హెడమాష్టర్లు,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పానగల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757